
# (వా)నరబుద్ధి

జొన్నలగడ్డ సదాశివ




అప్పుడే తెలతెలవారుతున్నది.

యూనివర్సిటీ రోడ్డులో చెట్ల మీద ఆవాసమున్న పక్షి లోకపు హాళాహాళి!

తూర్పు నుండి నలు దిశలా విస్తరిస్తున్న ఇనోదయపు ఎఱ్ఱ కాంతులు నగరాన్ని శోభాయమానం చేస్తున్నాయి!

అంతే!

అంతవరకే!.... ప్రశాంతతనీ - ఈ నగర సౌందర్యాన్ని శుభ్రంగా, ఆనందంగా ఆస్వాదించగల సమయం అంతవరకే!

తర్వాత నగరం ఆవులించి కదలటం మొదలుపెడితే...

వాహన భూతాల కర్కశ ధ్వనులు! 'మర' మనుషుల రక్కసి ఊహల గాడ్పులు! ఆకలి కడుపుల హాహాకారాలు!

జీవనం నమరం!

ఒక్కటే ధ్యేయం?

మనుగడ!

ఆ ఉదయం 'జాగింగ్' కని అలస్యంగా బయలుదేరిన మూర్తి తిరుగుముఖంలో ఏదో ఆలోచిస్తూ నడుస్తున్నాడు.

అప్పటికే జన నంచారం ఊపందుకుంటోంది. అడపా తడపా వాహనాలు నర్రున దూసుకెడుతున్నాయి.

విద్యానగర్ వంతెన మీద యధాలాపంగా నడుస్తున్న మూర్తి ఉలికిపాటుతో నిలబడిపోయాడు. అప్పుడే... 'రైలింగ్' పక్క నుంచి ఒక్క గంతేసి తన కెదురుగా నిలబడింది ఓ కోతిపిల్ల!

మూర్తి... తననే పరిశీలనగా చూస్తున్న ఆ కోతి పిల్లని విస్మయంగా చూస్తున్నాడు.

ఆకుపచ్చ సిల్కు చొక్కా, దాని మీద మరొక ఎరుపు 'నూలు' చొక్కా - చేతులు కత్తిరించబడి 'వెస్టు కోటు'లా తొడుక్కుని ఉంది ఆ కోతిపిల్ల!

అప్పుడు చూశాడు - దాని మెడక్కట్టిన తాడు రెండవ చివర, ఎడమ చేతి తర్జనికి చుట్టుకుని 'రైలింగ్' మించి వంగి బ్రిడ్జి కింద రైలు పట్టాల పక్క నున్న గుడిసెల వైపు చూస్తున్న వ్యక్తిని.

వృద్ధుడు కాదు... కానీ నడి వయస్సు దాటిన వాడే. చిరుగులు పడి, మురికి పట్టిన పైజామా, బనీనూ, తలకీ రంగులు వెలిసిన పాత గళ్ల తువ్వాలు కట్టుకుని ఉన్నాడు. చేతిలో పది అడుగుల పొడవు వెదురువానం. భుజాన ఓ 'జోలి' లాంటి సంచి.

ఎవర్నో ఉద్దేశించి అరుస్తున్నాడు.

"ఉసే నాగులూ... నాగులో... రాముడ్ని తీసుక జల్ది బేదెల్లూ" మళ్లీ అరిచాడు.

"పొద్దెక్కిపోతంది. ఆఁ!.... మ్యాట్నీ టయానికి నంగం సెంటర్ల ఆట పెట్టాల జూడూ..."

"అట్లనే, అట్లనే..." క్రింది నించి నన్నని గొంతు.

ఆ మనిషి నణుక్కుంటూ వెనుదిరిగాడు.

"ఈ పోరి గద్దరొచ్చి సావ! ఎప్పుడు నస్తదో.... దినాం పది ఆటలు పెట్టకుంటే పైన లేడెల్లుతాయి? నా కొచ్చేడియి కల్లు నీల్లకే సాలకుండె... తినని కోడెల్లుతాయి...?"

ఇం కేవేవో తిట్టుకుంటూ తనను దాటి 'ఆర్ట్స్ కాలేజి' వేపు నడుస్తున్నాడు.

కోతిపిల్ల ఓ సారి మూర్తిని 'గుఱ్ఱు' మని బెదిరించి ఎగిరి ఆ మనిషి భుజం మీద కూచుంది.

వినుగులో ఉన్న 'వాడు' ఒక్క విదిలింపుతో దాన్ని కిందకు తోస్తూ...

"తియ్, నీ యమ్మ, దొంగనా కొడకా!" అన్నాడు.

కింద కురికిన కోతి నిలబడిపోయింది.

"ఏం... ఎత్తుకుంటే అంత బరువై పోయానా... మవ్వు పెట్టే తిండికి...?" అన్న ట్టున్నాయి దాని చూపులు.

"ఏంబే! నక్రాలు? జేదెల్లి రెండడుగు లెయ్యలేదు - నర వాహనం కావాలిబే నీకు... నడు.... నడు..."

అది గారాం పోతూ "ఎత్తుకోవా?" అన్నట్టు అడిగింది తన భావలో.

"భుజం ఎక్కనిస్తేనే..." అన్నట్టు కదలకుండా నించుంది కూడ.

"ఏందిరో లచ్చుమనసామి! నిన్న మావట్నించి కల్లు నుక్కలేక తిక్కగున్నా ననలే! పొదుగాలే నాతో ఎట్టుకున్నావంటే... మంచిగుండదు.. నడుబే జెల్దీ!" కదలబోయాడు వినుగ్గా.

వాడి మాటల్నీ ఆ కోతిపిల్ల చేష్టల్నీ ఆశ్చర్యంగా గమనిస్తున్న మూర్తిలో ఆసక్తి పెరిగి తనకి తెలియకుండానే నాలుగడుగుల్లో వాళ్ల వద్దకు చేరి జిజ్ఞాసువులా నిలబడ్డాడు.

అంతలో... "ఆకలేస్తోంది. ఎట్లా నడవను?" తన భాషలో అడిగాడు లక్ష్మణస్వామి - కుడి చేత్తో కడుపు మీద కొట్టుకుని, తర్వాత రెండు చేతులూ నెత్తిన పెట్టుకున్నాడు.

మూర్తికి కూడ ఆ చేష్టతో దాని భాష అర్థమయి మరింత ముచ్చటేసింది.

."ఒరేయ్! ఈ గెడ కట్టి గెవాస్కర్ గానిలా ఒక 'చెక్కా' ఇచ్చుకున్నానంటే - ఎడ వత్తవే ఎరికేనా?..." చేతిలో కఱ్ఱ పైకెత్తి 'లా కాలేజి బిల్డింగ్' పైకి చూపిస్తూ వళ్ళు బిగించాడు.

ఆ మాటకు ఆపుకోలేనంత నవ్వొచ్చినా... లక్ష్మణుడి మొహం చూసి నిశ్చేష్టుడై పోయాడు మూర్తి.

ఆ క్షణంలో... లక్ష్మణుడి కళ్ళలో.... కాలే కడుపుతో కార్మిక వీరుడు ధనిక స్వామిని దగ్ధం చేసే కణకణ లాడే నిప్పులు! భగభగ లాడే మంటలు - తోచాయి మూర్తికి.

"తినబెట్టి రెండు దినాలాయె. ఎడకెల్లి నడుస్తడు?" అని, మళ్ళీ ఆ వ్యక్తి ఏవనుకున్నాడో....

"నరె నడువ్! తార్నాకల ఒక అటేసినంక చారాన వళ్లీలు పోపిస్తలే. మంచేనివి; దా" అంటూ లక్ష్మణుడ్ని ఎడం చేత్తో పైకెత్తి భుజానేసుకుని చకచకా పెద్ద పెద్ద అంగలతో వెళ్లిపోతున్నాడు.

మూర్తి వెనక్కి తిరిగి విద్యానగర్‌లోని ఇంటి వైపు నడుస్తున్నాడు. కాని - మనస్సంతా నిశ్చలమైన చెరువు నీటిలో రాయి విసిరినట్లు కకావికలమైంది - ఎందుకో గాని.

*** *** ***

మే నెల కావటంతో... ఆ రోజు పొద్దున నుండే వేడి గాడుపు ప్రారంభమైంది.

ఎండ చఱ్ఱు మంటోంది పది గంటలకే.

అయినా...

ఎక్కడ చూసినా -

మహారాజుల వాహనాల వేగాలు!

జీవికకై జన సందోహపు నురుగుల పరుగులు!

అంతులేని జీవన ప్రవాహం!

చార్మినార్ చౌరస్తాలో సిగ్నల్ కోసం స్కూటర్ ఆపుకుని, రోజూ అనుకునే మాటల్నే మరోసారి మనసులో అనుకున్నాడు మూర్తి.

మూర్తి భార్య ఇద్దరు పిల్లల్నీ తీసుకుని వేసవి శలవులకి పుట్టింటి కెళ్లింది.

ఆ రోజు ఆదివారం అవటం వల్ల వంట పని పెట్టుకోకుండా - ఏదైనా 'మార్నింగ్ షో' కెళ్లి హోటల్లో భోజనం చెయ్యా లనుకున్నాడు. సినిమా చూసి ఎన్నాళ్లయిందో!

"ఇంకా సిగ్నల్ పడదేం?" అనుకున్నాడు మూర్తి.

వాచీ చూసుకున్నాడు. పదిన్నర! స్కూటరు మీద కూచునే నాలుగు వైపులా చూశాడు. నాలుగు రోడ్లలో సినిమా హాళ్లే! ఒక్కో రోడ్డులో రెండేసి, మూడేసి - పక్క పక్కనే.

అన్ని హాళ్ల ముందు వేలాది జనం!

'క్యూ'ల్లో వెనకపడతామని - పసిపిల్లలతో, ముసలి వాళ్ళతో ఆడవాళ్ల అత్రుతలు!

హీరో, హీరోయిన్ల కుఱ్ఱ అభిమానుల ఉరుకులూ, పరుగులూ!

అంతా కోలాహలం!

ప్రతి రోజూ, ప్రతి ఆట సమయంలోనూ... ఆ 'సెంటర్'లో అలాగే ఉంటుంది.

జన సముద్రం!

రకరకాల మనుషులు. వీళ్ళందరికీ ఎ క్కడి నించొస్తుందో? ఎంత డబ్బు!

తను కుటుంబంతో ఒక్క సినిమా కెడితే యాభయి రూపాయి లయింది కిందటి నెల. అందులోనూ బుజ్జిగాడికి టిక్కెట్టు లేదు.

ఈ ఊ రొచ్చినప్పటి నుండి 'నెలకి ఒక్క సినిమా మాత్రమే' అని రూలు పెట్టాడు మూర్తి. భార్య సరేనంది. నిజానికి తన ఉద్యోగానికి, వీటికి లంకె కుదరదు. తను లేకుండా తన శ్రీమతి పిల్లల్ని తీసుకుని ఎక్కడికీ వెళ్లదు. కనకనే తను ఒక విధంగా బతికిపోయాడు.

వెనక నున్న కార్ల హారన్ల హోరుకి ఆలోచనల్లోంచి బయటపడి స్కూటర్ని ముందు కురికించాడు మూర్తి.

*** *** ***

ఓడియన్‌లో సినిమా వదిలారు. ఎ.సి.లో కూడ ఉక్కపోతకి చెమటతో బట్టలు ఒంటికి అంటుకుపోయి బయటికి వచ్చిన మూర్తికి వెచ్చని గాడుపు చెవుల్లోంచి దూసుకుపోయి ఒళ్లు ఆవిరించి నట్లైంది.

త్రైలోక్య చూడామణి అయిన మార్తాండుని అనంతకోటి కిరణాలు నిప్పుల ధార లైనట్లు... ఎండ!

కళ్లు మండుతున్నాయి. వాచీ చూసుకున్నాడు మూర్తి. ఒంటి గంటా నలభై నిముషాలు.

బయట ఎటు చూసినా జనం.... జనం! మ్యాట్నీ జనం కూడా తోడై నేల ఈనినట్లుంది ఆ ప్రాంత మంతా.

మరో పావు గంటకు - ఎలాగో స్కూటర్‌తో రోడ్డెక్కాడు మూర్తి.

ఇప్పుడు భోజనం చెయ్యా లనిపించలేదు. 'ముందు స్నానం చెయ్యాలి' అనుకోగానే స్కూటరు వేగం పెంచాడు.

ఆ సమయంలో ట్రాఫిక్ నిబంధనలు లేవు. రద్దీగా ఉన్నా వాహనాలు ఆగకుండా సాగిపోతూనే ఉన్నాయి.

ఆర్టీసి, వి.ఎస్.టి కూడ దాటాక రద్దీ తగ్గింది కొంచెం.

మరో పది గజాల దూరంలో రోడ్డుకి కుడి వైపున జనం గుంపుగా మూగి ఏదో వింతగా చూస్తున్నారు. ఇంతలో పిల్లల కేకలు, ఈలలు, చప్పట్లు!

అన్నింటినీ పరిశీలనగా చూసే అలవాటు చొప్పున స్కూటరు జనం దగ్గరకు పోనిచ్చి ఆపాడు మూర్తి.

వర్తులంగా నిలబడ్డ జనం మధ్యలో... కోతి! విచిత్రంగా... ఒంటికి బిగుతుగా ఉన్న మాసిపోయిన సిల్కు చొక్కా, నిక్కరు తొడిగి వెనక కాళ్ల మీద నిల్చుని ఉంది.

మూర్తికి ఆ ఉదయం తారనపడ్డ మనిషి... కోతిపిల్ల... ఊహు... లక్ష్మన్న జ్ఞప్తి కొచ్చారు. ఆ మనిషి మాటలు, తిట్లూ, కో... లక్ష్మన్న చేష్టలు కళ్ల ముందు దృశ్యమైనాయి.

చుట్టూ జనం అందర్నీ చూశాడు మూర్తి.

"ఊహూ... ఆ మనిషి లేడు" అనుకుంటుండగా వినపడింది సన్నని గొంతు.

"పెద్ద సార్లు కూడా - అందరూ మల్ల చప్పట్లు కొట్టుండ్రి." పదేళ్ల పిల్ల చేతిలో చిన్న ఇనప

## ఎడమ కుడి అయితే!




దేవదాస్ ఇప్పుడు బతికుంటే "ఎడమ కుడి అయినా ఫరవాలేదోయ్!" అని పాడి ఉండేవాడు. హైదరాబాద్‌లో ఓ ఫుట్‌బాల్ కోచ్ సయ్యద్ అబ్దుల్ వారిస్ గారి కుటుంబం మొత్తం గిన్నీస్ బుక్‌లోకి ఎక్కేస్తోంది. అంటే వారేదో సాహసకృత్యాలు సాధించారనుకుంటే మనం పొరబడ్డట్టే. సదరు కోచ్ సయ్యద్ గారి భార్య అమ్తుస్ సమీ, ఆయన ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు - వీరందరికీ గుండె కుడివైపున ఉందట. పైగా వీరందరూ మంచి ఆరోగ్యవంతులట. పైగా సయ్యద్ గారి మనుమరాలికి ఎడమా కుడీ కాకుండా మధ్యలో ఉందట గుండె.

గుండె కుడి వైపున ఉండటాన్ని డెక్స్ట్రోకార్డియా అంటారు. వీరందరికీ ఎక్స్‌రేలు తీసి వీరికి గుండె కుడివైపున ఉందని ధృవీకరించారు ఉస్మానియా ఆసుపత్రి ఛీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుధీర్ నాయక్. దగ్గరి సంబంధాలు చేసుకోవడం వల్ల ఇటువంటివి సంభవిస్తాయని డాక్టర్ సుధీర్ నాయక్ గారి ఉవాచ. ●

'రింగ్'తో మధ్యలో కొచ్చింది. మళ్లీ చప్పట్లూ.... ఈలలు!

"రామన్నకి దండం పెడతా! ఇగ జూడుంత్రి! ఈ సిన్న చక్రంల గుండ దూరి మా రామన్న గెట్లా బయటి కెల్తుతడో చూడుంత్రి!"

, ఆ పిల్ల విసిరిన 'రింగ్' అందుకుంది కోతి. దాన్ని నెత్తి మీద పెట్టుకుని జనం అందరి వైపూ తిరిగి చూసింది. తల కూడ దూరని ఆ 'రింగ్'ని ఊపిరి బిగపట్టి మెడ దగ్గరికి చేర్చింది. తరువాత ముందు కాళ్లు రెండూ ఒకేసారి పైకెత్తి 'రింగ్'లో దూర్చి మెలికలు తిరుగుతూ కిందకి జార్చుకుంటూ - చివరికి అతి కష్టం మీద రింగ్‌ని తోక మీద నించి బయటికి తీసి పై కెగరేసింది.

ఆ నమయంలో దాని కళ్లలో నీరూరటం కనిపించింది మూర్తికి.

ఆ పిల్ల రింగ్‌ని అందుకుని కింద వడి ఉన్న నంచిలో వేసి - అందులోంచి ఓ నత్తు గిన్నె తీనుకొచ్చి కోతికి అందిస్తూ -

"దయ గల సార్లూ - అమ్మలూ! ఈ రామన్న ఆకలితో ఉండు. ఇన్ని ఇద్దెలు చూపించిన రామన్నకి దరమం సెయ్యంత్రి. చారానా, దస్ పైసా... మీకు తోసినట్టియ్యంత్రి. ఆకలైతంది. సార్లూ... దండ మెడతా.. అమ్మలూ..." అంటూ ఆ పిల్ల మధ్యలో నిలబడి ఉంది. గిన్నె పట్టుకుని కోతి చుట్టూ నిలబడ్డ జనం ఒక్కొక్కరి దగ్గరికి వెళ్లి ఆగి మొహాల్లోకి చూస్తోంది.

ఆట అయిపోయిందని గ్రహించిన జనం ఒక్కొక్కరే జారుకుంటున్నారు. నలుగు రైదుగురు మాత్రం ఐదు పైనలు, వది పైనలు చొప్పున వేశారు. మరోసారి చుట్టూ తిరిగి వచ్చి గిన్నె ఆ పిల్లకిచ్చి కూచుంది. ఆ అమ్మాయి గిన్నెలో చిల్లరని చేతిలోకి వంపుకుని చూసి నిరాశ వడిపోయింది. వెళ్లటానికి కదుల్తున్న జనానికి ఎదు రెడుతూ దీనంగా అడుగుతోంది...

"ఆకలికి నచ్చిపోతన్నా సారూ. ఒక్క వది పైనలు.. ఒక్క వది పైనలే బాబూ.... అమ్మా."

మూర్తి ఆ అమ్మాయి దగ్గర కెళ్లి ఓ పావలా ఇచ్చి వెనక్కి తిరిగి స్కూటరు దగ్గర కొస్తున్నాడు.

అప్పుడే - రోడ్డు కవతలి వైపు నుంచి అరటి వళ్ల బండిని తోనుకొస్తున్నా డో వ్యక్తి - ఇటు వక్క జనాన్ని చూసి.

అరటి వళ్లని చూడగానే - ఆకలి గుర్తొచ్చింది మూర్తికి.

ఆకలి!

"రామన్న ఆకలితో ఉండు. ఇద్దెలు జూపిన రామన్నకి దరమం... చారానా... దస్ పైసా... ఆకలైతంది సార్లూ....!.... ఆకలి!"

వేడిగాడుపుతో కలిసి చెవుల్లో దూనుకుపోతున్న ఆ చిన్న పిల్ల మాటలు!

ఆకలి!

"ఆకలంటూ - అన్న మంటూ, కేకలేసే పేద వానికి, అన్నపూర్ణా హస్త మందున, అన్నముంటే లాభ మెంతో, నున్న మున్నా లాభ మంతే.... ఆకలీ! మందు టాకలీ!"

ఎప్పుడో చదివాడు! తను పుట్టక ముందు

# బీనా భాష్యం

**నహజ విరోధము** : సృష్టి చేతనే కొన్ని ప్రాణులకు పరన్పర వైరుధ్యము వచ్చెను. ఉదా: పిల్లి- ఎలుక. పాము - ముంగిన. భార్య - భర్త.

**ఆర్థిక శాస్త్రము** : వస్తువులు ధరలు పెరిగిననూ, తరిగిననూ అందుకు తగిన కారణములు శోధించు శాస్త్రము.

**నీతి** : నిర్ణీత పరిస్థితులలో నీవు తప్ప ఇతరులు నడుచు కొనవలసిన ధర్మ మార్గము.

**వన్ను** : రెండు వ్యతిరే కార్థములు కల మాట. ఉదా. వళ్లు ఉండాలి. వన్నులు పోవాలి.

**జాతిపిత** : ఒక జాతికి తండ్రి. దీనికి స్త్రీ లింగము లేదు.

**నంధి** : యుద్ధము చేయుచున్న రెండు దేశములు తమలో ఎవరు ఓడిపోవుదురో తెలియనప్పుడు చేయు స్నేహము.

**బహిష్కృతుడు** : దేశ శ్రేయస్సునకే దేశము నుండి బైటకు వంవబడిన వాడు. అయిననూ అంబాసిడరు కాడు.

**కసాయి** : జంతువులను చంపు వాడు. మనుమలను చంపు వానిని వీరుడు, సైనికుడు అందురు.

**బలము** : ధర్మము, న్యాయము

**ఆంగ్లేయులు** : వీరు భారత దేశము తొలుత వాణిజ్యము కొరకు వచ్చిరి. దొరసానులు వీరు తెచ్చిన నరకులలో ఒకటి.

**పేకాట** : దీనిని రెండు సమయములలో ఆడవలెను. ఆడుటకు డబ్బు ఉన్నప్పుడు, లే నప్పుడు.

**పవిత్ర ప్రేమ** : ముద్దును దాటి సాగించుటకు అవకాశములేని ప్రేమ

**నౌక** : నావ. నంసారమును ఒక వరి నముద్రముగానూ, ఒక వరి నౌక గాను పోల్చు కవులను నమ్మరాదు.

**వృద్ధాప్యము** : దేవుని యందును, ఆయుర్వేదము నందును నమ్మకము ఏర్పడు వయను.

**ప్రేమ** : అందరు ఆడవాళ్లు ఒక్కలాంటి వారు కా రను భ్రమ. ఈ భ్రమను వివాహము పోగొట్టును.

**మామ** : ప్రేమ పాటలతో ప్రాన కుదరనప్పుడు సినీ కవులు ఉపయోగించు రెం డక్షరములు.

**మొగుడు** : ఆఫీసరు లేక అధికారి. ఆఫీసరు భార్య రంకు మొగుడు.

**వర్తమానము** : పోయే కాలము

**మనస్తత్వ శాస్త్రము** : వర స్త్రీ ఏల బాగున్నదో తెలియ చేయు శాస్త్రం.

**స్నేహము** : మిత్ర ద్రోహమునకు పునాది. అందగత్తె. భర్తతో చేయ దగినది.

**గ్రహములు** : మానవుని జీవితాంతము పీడించునవి. ప్రభుత్వము పదవ గ్రహము.

**కాకి** : కోయిల నవతి తల్లి

**పావురాయి** : పావురము. అర్థరాయి, పూర్తిరాయి వక్షులను శాస్త్రజ్ఞులు ఇంకనూ కనుగొన వలసి ఉన్నది.

**మర్రిరెడ్డి** : ఆంధ్ర నాయకులు. వీరు రావిశాస్త్రి గారిని కారాగారమునం దుంచలేదు.

**విప్లవ వాది** : ఆర్గ్యుమెంటులో నమ్మకము లేని మనిషి.

**ఛాందసుడు** : కమ్యూనిస్టు తండ్రి.

**కార్టూనిస్టు** : వ్యంగ్య చిత్రకారుడు. తనకు చిత్ర కళ కంటె హాస్య రన మెక్కువగా కలదని నమ్ము మూర్ఖుడు.

[ఇంకా ఉంది]

బీనాదేవి

"జంవన" గారు రాసిన 'ఆకలి' గీతం గుర్తు కొచ్చింది.

అరటి వళ్లబండి దగ్గర కొచ్చింది.

"ఎట్లా అరటి వళ్లు?" అడిగాడు మూర్తి.

"చార్ రుపియా. ఇయ్యాల్నా డజన్?"

"అర డజను చాల్లే - మంచివియ్యి."

బండి వాడు పళ్లు లెక్కపెట్టి గెలలోంచి చాకుతో కోసి అర డజను వళ్లు మూర్తి కందించటానికి చెయ్యి జూపాడు.

అంతే!

ఎప్పు డొచ్చిందో? ఎవరూ చూళ్లేదు.

బండి వాడి చేతిలో వళ్లు గుంజుకుని వరుగెత్తి పోతోంది కోతి.

బండి వాడు అరుస్తూ వెంటబడ్డాడు.

మూర్తితో పాటు మిగతా జనం ఆశ్చర్యంగా చూస్తున్నారు. పిల్లలు నవ్వుతూ గంతులేస్తున్నారు.

బండివాడు కేకలేస్తూ తరమటంతో అరటి వళ్లని నోటితో కరిచి పట్టి పక్కనే ఉన్న 'ట్రాన్స్‌ఫార్మర్' స్తంభం పట్టుకుని పై కెక్కేసింది.

స్తంభం పైన అడ్డంగా ఉండే 'ఆంగ్యులర్' మీద కూచుని వళ్లు ఒళ్లో పెట్టుకుని ఓ సారి కిందకు చూసింది. క్రింద నున్న జనం అందరూ నోళ్లు తెరుచుకుని దాని వైపే చూస్తున్నారు. ఒక్కొక్క వండే ఒలిచి సావకాశంగా తినసాగింది.అప్పటికి మూడు వళ్లు తినేసింది.

"రామన్నా! దిగిరా... జల్ది అచ్చెయ్... దిగు...రా... రామన్నా... ది..గి..రా..."

క్రింద నుంచి ఆ అమ్మాయి ఆందోళనగా పిలుస్తోంది. పావం - ఆ పిల్లకి ఏం చెయ్యాలో తోచక ఏడుపొస్తోంది.

పైన ఎండ మంటలు మండిస్తోంది. కాళ్లు కాలిపోతున్నాయి. మరోసారి కోపం, నిస్సహాయత నిండిన గొంతుతో బిగ్గరగా కేక పెట్టింది.

"దిగిరా రామన్నా!"


రామన్న 'ఆంగ్యులర్ రాడ్' మీద కదిలింది. మిగిలిన మూడు వళ్లు ఒళ్లోంచి జారి కిందపడి చితికిపోయాయి. మరో సారి కిందకి చూసింది - చితికిపోయిన వళ్లనీ - ఆ పిల్లనీ - మార్చి మార్చి చూసింది. చెట్ల కొమ్మ మీదకి నడిచినట్లు - ఒక తీగ మీద కాలు మోపి, ముందు కాళ్లు మరో తీగ మీద మోపింది. అంత ఎండలో కూడ జనానికి కళ్లు చెదిరే మెఱువు మెరిసినట్లయింది. మరుక్షణం... రామన్న శవం మాడి నేల రాలింది. 'ట్రాన్స్‌ఫార్మర్' కింద పరిచిన కంకర మీద పడ్డ రామన్న శవం తాలూకు శబ్దం - ఆ అమ్మాయి పెట్టిన పొలికేకలో కలిసి ఎవరికీ వినిపించలేదు.

"రామన్న నచ్చిపోయిండు - మా రామన్నా..." అంటూ ముందు కురకబోయిన ఆ పిల్లని రెండు చేతులు గట్టిగా పట్టేసేయి.

మూర్తి చేతుల్లోంచి జారిపోయి, కాలుతున్న ఇసుకలో పడి దొర్లుతూ ఏడుస్తోంది ఆ అమ్మాయి.

రామన్న చచ్చినందుకు - తండ్రి తనని కూడ బతక నివ్వడని శోకాలు పెడుతూ పిచ్చిదానిలా ఏడుస్తోంది.

మూర్తి మోకాళ్ల మీద కూచుని నముదాయిస్తూ - ఓ అయిదు రూపాయల నోటు చేతిలో పెట్టాడు.



**రామాయణ** గాథలను మనోహరంగా చిత్రించిన తాళ పత్రాల ఆల్బం బయల్పడింది. ఇది పదహారో శతాబ్దానికి చెందినదిగా, ప్రపంచంలో ఇప్పటి వరకు బయల్పడిన బొమ్మలతో కూడిన తాళ పత్ర వ్రాత ప్రతులలో బహుశా ఈ చిత్ర రామాయణమే అతి ప్రాచీనమైనదిగా త్రివేండ్రంలోని ఓరియంటల్ పరిశోధనా సంస్థ పేర్కొన్నది. ఈ వ్రాత ప్రతిలో 98 తాళ పత్రాలు ఉన్నాయని, ప్రతి ప్రతిలో 98 తాళ పత్రాలు ఉన్నాయని, ప్రతి పత్రం 13.5 అంగుళాలు పొడవు, రెండు అంగుళాలు వెడల్పు ఉండి వీటిపై రామానందుని ఆధ్యాత్మ రామాయణాన్ని 359 చిత్రాలతో వర్ణించారని, ఈ వ్రాత ప్రతి క్రీ.శ. 1530 సంవత్సరానికి చెందినదని, దీనిని 1943 లో అలెప్పీ జిల్లాలోని కోజ్హి ముక్కు గ్రామంలో ఒక వ్యక్తి నుంచి గ్రంథాలయం కేవలం 175 రూపాయలకు కొనుగోలు చేసినట్లు రికార్డులో రాసి ఉంది. 16 వ శతాబ్దంలో అలంకరణ, వస్త్రధారణ, తెలుసుకోవడానికి ఈ గ్రంథం సహాయకారి కాగలదని సంస్థ డైరెక్టర్ తెలియజేస్తున్నారు.

సేకరణ : వేంపల్లి గంగాధర్
[రైల్వే కొండాపురం]

"చూడు... అలా ఏడవకూడదు. ఈ పైసలు మీ అయ్య కిచ్చెయ్. ని న్నేమీ చెయ్యడు. ఇం కో కోతి పిల్లని తెచ్చిస్తాడు" అంటూ లేచాడు.

ఇంతకుముందు ఆట చూసి పైసా కూడ ఇవ్వకుండా జారుకోబోయిన మర్యాదస్తులు - ఇప్పుడు జాలిపడి రూపాయి, రెండూ ఆ పిల్ల చేతిలో పెట్టి వెడుతున్నారు. ప్రతి మనిషి ఎంతో కొంత ఇచ్చి వెడుతున్నారు. నోట్లతో, చిల్లరతో దోసిలి నిండిపోయింది.

ఈ పరిణామానికి ఆశ్చర్యంతో లేచింది ఆ పిల్ల. దోసిట్లో డబ్బు గిన్నెల్లో వేసి పట్టుకుని నిల్చుంది ఏడుపు మరిచిపోయినట్లు.

వెళ్లబోయిన మూర్తి వెనక్కొచ్చి ఆ పిల్ల నడిగాడు.

"నీ పే రేమిటి?"

"నాగులు" అంది.

పొద్దున 'ఆ మనిషి' వంతెన మీద నుంచి 'నాగులూ' అని పిలవటం గుర్తొచ్చింది మూర్తికి.

"మరి మీ లక్ష్మన్న నెవరు తీసు కెళ్లారు?"

ఉలిక్కిపడింది నాగులు. నీ కెట్లా తెలు సన్నట్టు చూస్తూ అంది.

"మా అయ్య - పోతరాజా.... ఆడు నీ కెరకనా?" అడిగింది.

"తెలియ" దన్నట్టు త లూపి స్కూటర్ రెక్కి వెళ్లిపోతున్న మూర్తిని చూస్తూ నిలబడిపోయింది నాగులు. గిన్నెలో చిల్లర వేస్తూనే ఉన్నారు - వానర ప్రేతానికి చెందిన అనాథ బాలికపై దయ గల పుణ్యాత్ములు!

*** *** ***

**మూర్తి** స్కూటరు విద్యానగరు రోడ్డు మీద నుంచి మలుపు తిరిగి వి.ఎస్.టి. రోడ్డులో పోతోంది. జమిస్తాన్‌పుర బస్‌స్టాపు కీవల రోడ్డుకి ఎడమ పక్క నున్న 'ట్రాన్స్‌ఫార్మర్'ల వైపు చూశాడు. స్కూటరు ఆగిపోయింది. తనే ఆపేడేమో! ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర పోతరాజు నిలబడి ఉన్నాడు. రోడ్డు నిర్మానుష్యంగా ఉంది.

'లచ్చుమన్నా! ఒక్కపాలి ఈ తంబ మెక్కి పైన తీగ లట్టుకుని ఉయ్యాలూగిరా...పో... జల్ది పోరాబై!... మంచోనివి గాదురా!... నీ యవ్వ - నువ్వు తీగలట్టుకుని ఊగాలా.... నేను సీసా మందు... రమ్ము. కొట్టాల...." బతిమి లాడుతున్నాడు పోతరాజు.

లచ్చుమన్న రెండు అరచేతుల్నీ చెంపల కానించుకుని పోతరాజునే చూస్తున్నాడు సాలోచనగా.

ఇక బతిమిలాడడం అయిపోయింది.

"ఎక్కుబే.... నీ యవ్వ...." కోపంగా ఒక్కసారి గదిమాడు. లక్ష్మన్న ఒక్క గంతులో స్తంభం పట్టుకుని ఒక బారెడు పైకెక్కి ఆగిపోయాడు మధ్యలో.

"అట్లనే... అట్లనే పై కెల్లిపోయి తీగ లట్టుకు ఊగిరావాల...పో...పో... ఊగైతేరా - నీత ని 'మౌజు'లు తినిపిస్తా... ఏన్నంటే అన్ని...!" లక్ష్మన్న ఓ సారి పైకి చూసాడు.

ఆకాశంలో ఎత్తుగా విమానంలా వలయాలు కొడుతున్న ఒంటరి గ్రద్ద!

"మనిషీ! నీ బుద్ధి... థూ!" అన్నట్లు లక్ష్మన్న పోతరాజుని చూస్తూ గుఱ్ఱు మంటున్నాడు."